క్లుప్తంగా

ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ప్రదీప్‌రెడ్డి

మానకొండూర్‌రూరల్: మండలంలోని ఊటూర్-లక్ష్మీపూర్ ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో తాలు పేరుతో రైతులను దోపిడీ చేయొద్దన్నారు. లక్ష్మీపూర్, వివిధ సమీప గ్రామాల రైతులు, ప్రజలకు అందుబాటులో ఉండేలా పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం చైర్మన్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ...సంఘం డైరెక్టర్లతో చర్చించి బంకు ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. గత గణాంకాలను చదివి వినిపించకపోవడంతో రైతులు అసహనానికి గురయ్యారు. రైతులకు సమాచారం ఇవ్వడంలో పాలకవర్గం, సీఈవో నిర్లక్ష్యం వహిస్తున్నారని కొంతమంది రైతులు ఆరోపించారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో తక్కువ సంఖ్యలో రైతులు హాజరు కావడంతో సమావేశం త్వరగా ముగించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ పడాల సతీష్, సీఈవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామ పంచాయతీలు



సర్పంచ్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ రవీందర్

చిగురుమామిడి: సీఎం కేసీఆర్ పాలనలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. బుధవారం చిగురుమామిడి సర్పంచ్ బి. లక్ష్మణ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మౌలిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీలకు విరివిగా నిధులు వస్తున్నాయని, చిగురుమామిడిలో రోడ్డు వెడల్పు కోసం ఇళ్లు కోల్పోయే వారితో ప్రత్యేక సభ నిర్వహించాలని పలువురు సూచించారు. మండలస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడంతో సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్ పద్మసదానందం, వార్డు సభ్యులు మధురవ్వ, సౌజన్య, లక్ష్మి, ఎం సంపత్, పి సంపత్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, మనోజ్, జీపీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సర్వే



సర్వే చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

గంగాధర: పర్యావరణ పరిరక్షణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల పాత్ర కీలకమని ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత ఆర్. గోపికృష్ణ అన్నారు. గర్శకుర్తి, కాసారం గ్రామాల్లో వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శిబిరానికి హాజరయ్యారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళి మొక్కల పెంపకం, భూగర్భ జలాల ప్రాధాన్యతపై వివరించారు. అనంతరం శ్రమదానం చేశారు. నిరుద్యోగ యువతపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో కె. సతీశ్‌కుమార్, ఎస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



జమ్మికుంట: మండలంలోని మాచనపల్లికి చెందిన మాడ్గుల జయ కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు పర్లపల్లి నాగరాజు బుధవారం అందజేశారు. బడుగు, బలహీన వర్గాలను సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందన్నారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల తీరుపై నిరసన

హాజరుకాకపోవడంపై ఆగ్రహం.. సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీలు

- సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజాప్రతినిధుల అసహనం
- జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీసీఈవోకు ఫిర్యాదు
- ఎంపీడీవో ఆఫీస్ ఎదుట బైఠాయింపు



ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న ఎంపీటీసీలు

రామడుగు: మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలను విన్నవించుకుందామంటే కనీసం జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు హాజరుకాకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నిరసన వ్యక్తం చేస్తూ మండలంలోని ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. బుధవారం మండల సభ ఎంపీపీ కలిగేటి కవిత అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీరాజ్‌శాఖపై సమీక్ష నిర్వహిస్తుండగా.. దేశరాజ్‌పల్లి ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... అధికారులు సమావేశాలకు హాజరుకావడంలేదని, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని కనీసం డివిజన్ స్థాయి అధికారులు కూడా హాజరుకావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును నిరసిస్తూ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించడంతో ఎంపీటీసీలు అందరూ సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. సమావేశాలకు జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు రాకపోవడంపై ఎంపీపీ కలిగేటి కవిత జిల్లా పరిషత్ సీఈవోకు ఫిర్యాదు చేస్తూ ఉత్తరం రాశారు. సమావేశంలో జెడ్పీటీసీ మార్కొండ లక్ష్మి, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, తహసీల్దార్ రాజ్‌కుమార్, గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు శుక్రుద్దీన్ ఎంపీటీసీలు మహేందర్‌రెడ్డి, దేవిక, కరుణశ్రీ, హరీష్, పలుశాఖల అధికారులు, సర్పంచులు, పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

జెడ్పీసీఈవోకు వినతి

మండల సర్వసభ్య సమావేశానికి డివిజన్, జిల్లా స్థాయి అధికారులు హాజరుకావడంలేదని, దీంతో సమస్యలు పరిష్కారం కావడంలేదని ఎంపీపీ కలిగేటి కవిత, ఎంపీటీసీలు జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంకను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సర్వసభ్య సమావేశానికి అధి కారులు రాకపోవడంతో ఇబ్బందిపడాల్సి వస్తోందని, సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా ఎర్ర శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా జూపాక మల్లేశ్వరి, గౌరవ అధ్యక్షుడిగా చౌడమల్ల సారయ్య, ఆలేటి రవీందర్, వేల్పుల రత్నం, బొరగాల సారయ్య, ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి శ్రీనివాస్, మోరె మధు, సల్మాన్, తాటిపాముల రాము, గాలిబ్ శ్రీనివాస్ ముదిరాజ్, గంగిశెట్టి ప్రభాకర్, కోశాధికారిగా కొడిత్యాల నాగరాజు, గౌరవ సలహాదారులుగా డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తులసి లక్ష్మణమూర్తి, తునికి సమ్మయ్య, సందేల వెంకన్న ఎన్నికయ్యారు.

ఏప్రిల్ 1న తైబజార్ వేలం

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో తైబజార్ (అంగడి) బహిరంగ వేలం ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. వారం రోజులుగా తక్కువ వేలం వస్తుండటంతో పలుమార్లు వాయిదా వేశామన్నారు. వేలంలో పాల్గొనేవారు ఏదైనా జాతీయ బ్యాంక్ నుంచి రూ. రెండు లక్షల డీడీ, రూ. ఇరవై లక్షలకు సాల్వెన్సీ, నో డ్యూ సర్టిఫికెట్స్‌తో మార్చి 31 ఐదుగంటలలోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

రామడుగు: యువత అనవసరమైన వాటిపై దృష్టి సారించకుండా భిన్నంగా ఆలోచిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సూచించారు. బుధవారం మండలంలోని వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ముగింపు సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేట్ ఉద్యోగాలలో అత్యున్నత స్థానంలో స్థిరపడవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ మాట్లాడుతూ.. వలంటీర్లు గ్రామంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు ఆదర్శవంతంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో శాతావాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడూరి శ్రీవాణి, సర్పంచ్ తీగల సంగీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి హెచ్ఎం ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం వివిధ కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వలంటీర్లకు అదనపు కలెక్టర్ బహుమతులు అందజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ రాజుకుమార్

మానకొండూర్: సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై భాస్కరాచారి అన్నారు. మండలంలోని అన్నారం ప్రభుత్వ హైస్కూల్‌లో సైబర్‌ప్లాట్‌ఫాం సమావేశం నిర్వహించారు. అపరిచిత వ్యక్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వొదని, ఓటీపీలు చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.శంకర్, సర్పంచ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో..

మానకొండూర్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని శ్రీనివాస్‌నగర్ కేజీబీవీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కేజీబీవీస్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించేందుకు శ్రమించాలి

తిమ్మాపూర్: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తిమ్మాపూర్ సర్కిల్ సీఐ పి. రమేశ్ సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫాంలో భాగంగా మండలంలోని కేజీబీవీ, మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో సైబర్ నేరాలు, సైబర్ సెక్యూరిటీ సేఫ్టీ అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆండ్రాయిడ్ ఫోన్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం సాధించేందుకు శ్రమించాలన్నారు. ఇంటర్నెట్‌ను మంచి విషయాల కోసం వినియోగించాలని, పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు కూడా గమనించాలన్నారు. షీటీం ఏఎస్సై టి.విజయమణి, హెడ్ కానిస్టేబుల్ కమల, సైబర్ మెంటర్ షాహిని సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన



ముదిమాణిక్యంలో గర్భిణులకు సీమంతం

రామడుగు: పోషకాలతో కూడిన చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని గంగాధర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కస్తూరి అన్నారు. మండలంలోని కొక్కెరకుంట, వెదిర గ్రామ పరిధిలోని వెంకటగిరి అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలు వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి, సర్పంచ్ అభిషేక్‌రెడ్డి, ఎంపీటీసీ హరీశ్, హెచ్ఎం వసంత, అంగన్‌వాడీ టీచర్లు కనకలక్ష్మి, వసంత, అంజలి, విజయ పాల్గొన్నారు.

అల్గునూర్‌లో..

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమానికి కార్పొరేటర్ సల్ల శారదరవీందర్, హెచ్ఎం వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఆరునెలల వరకు చిన్నారులకు తల్లిపాలు, ఆరునెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం ఇవ్వాలని తల్లులకు సూచించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేశారు. పిల్లలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు డి.జమున, జి.అన్నపూర్ణ, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పారువెల్ల, హన్మాజిపల్లెలో...

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల, హన్మాజిపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐడీసీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారంతో పాటు చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలను బాలింతలు, గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, సర్పంచులు తీగల మోహన్‌రెడ్డి, లింగాల రజిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇశ్రత్, ఉప సర్పంచ్ మల్లేశం, కార్యదర్శులు చిరంజీవి, కవిత, అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, హేమలత, నిర్మల, ఆశా వర్కర్ రజియాబేగం పాల్గొన్నారు.

ముదిమాణిక్యంలో..

చిగురుమామిడి: మండలంలోని ముదిమాణిక్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాల్లో అధిక పోషకాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉంటాయని సూపర్‌వైజర్ రాజశ్రీ తెలిపారు. చిన్నపిల్లలు, గర్భిణులకు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు అందించాలన్నారు. అనంతరం చిన్నపిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముంజ శిరీషప్రకాశ్, ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు మాధవిలత, విజయకుమారి, కిషోరబాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



చెక్కులు అందజేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోరపల్లి, వెంకటేశ్వర్లపల్లి, విలాసాగర్, బిజిగిరిషరీఫ్, తనుగుల, వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి, నాగంపేట, శాయంపేట తదితర గ్రామాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఉపాధ్యక్షుడు రమేశ్, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకెళ్లాలి



సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలని కమల ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఇంద్రనీల్ అన్నారు. బుధవారం మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని, మారుమూల ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించాలన్న ఉద్దేశంతో కళాశాల స్థాపించామని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ హనుమకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



చొప్పదండి: బాలికల విద్యపై శ్రద్ధ వహిస్తున్న విజ్ఞాన జ్యోతి ఫౌండేషన్ సేవలు అమోఘమని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయారు అన్నారు. బుధవారం మండలంలోని రుక్మాపూర్ శివారు మోడల్ స్కూల్ ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సం చదువుతున్న 23 మంది మెరిట్ విద్యార్థులకు ఫౌండేషన్ తరుపున ఒక్కొక్కరికి రూ.ఆరువేల విలువైన నీట్, ఎంసెట్ మెటీరియల్‌ను అందించారు. జవహర్ నవోదయ విద్యాలయం సహకారంతో విజ్ఞాన జ్యోతి ఫౌండేషన్ సభ్యులు సేవా కార్యక్రమం చేపట్టారని వివరించారు. ప్రిన్సిపాల్ కోల రమేశ్, కోఆర్డినేటర్లు అబ్దుల్ రహమాన్, జానకిరాం పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వీణవంక : అకాల వర్షాలు, వడగళ్లతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ మండల కార్యనిర్వహణ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొక్కజొన్న రైతుల వివరాలు మాత్రమే వ్యవసాయ అధికారులు సేకరిస్తున్నారని, వరిపొలాల రైతులను పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ అధికారుల తీరుపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వడగళ్లతో ధాన్యం నేల రాలిందని, వరి రైతుల వివరాలు సేకరించి నష్టపరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతు వారీగా పంటనష్టంపై సర్వే

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు రైతు వారీగా సర్వే చేపట్టారు. అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం వరి 365, మొక్కజొన్న 370, మామిడి 141, కూరగాయలు 62 ఎకరాల్లో నష్టం జరిగినట్లు గుర్తించారు. కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు బుధవారం ఏవో బి.సత్యం ఆధ్వర్యంలో ఏఈవోలు అనుజ్ఞ, పైడితల్లి, రమ్య, జాఫరు ల్లా, ప్రణయ్ గ్రామాల్లో మొక్కజొన్న పంటపై సర్వే నిర్వహించారు. రైతు వారీగా వివరాలను సేకరించారు. గురువారం మొక్కజొన్న, ఏప్రిల్ 2 వరకు వరి వివరాలను సేకరిస్తామని ఏవో తెలిపారు.



చిగురుమామిడి: ఇందుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

వీడ్కోలు హంగామా



గన్నేరువరం: డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



శంకరపట్నం: తాడికల్ పాఠశాలలో..



మాట్లాడుతున్న హెచ్ఎం రాజిరెడ్డి

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల ప్రభుత్వ పాఠశాల ఏడో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు పలికారు. హెచ్ఎం పెద్ది బీరయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ తీగల మోహన్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రెడ్డవేని పర్శరాములు, టీచర్లు శ్రీలత, ప్రభావతి, శ్రీనివాస్, ఇప్తాకార్, చుక్కయ్య పాల్గొన్నారు.

తాడికల్, కన్నాపూర్‌లో..

శంకరపట్నం: మండలంలోని తాడికల్, కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు సుజాత, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, మాజీ సర్పంచ్ మహిపాల్, హెచ్ఎంలు రాజిరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో..

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. విద్యార్థుల సాంస్కృతిక, ఇతర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్ అందె స్వరూప విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట సతీష్, ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ ఉస్మాన్‌పాషా, హెచ్ఎం లక్ష్మణ్‌రావ్, సాగర్, లావన్య, లక్ష్మి, కరాటే మాస్టర్ భిక్షపతి, టీచర్లు పాల్గొన్నారు.

తప్పుగా నమోదు చేసిన సర్వే నంబర్లను తొలగించాలి

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం చామనపల్లిలో ఎస్సారెస్పీ కాలువ నిర్మాణం కోసం సేకరించిన భూముల్లో తప్పుగా నమోదు చేసిన సర్వే నంబర్లను తొలగించాలని రైతు వేల్పుల మాధవరావు బుధవారం తహసీల్దార్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. సర్వే నం.130/సీ/2లో 25గుంటలు, 126/ఏ/4లో 16 గుంటలు సేకరించినట్లు అధికారులు పేర్కొంటున్నారని, అయితే అవార్డు కాపీలో ఈ సర్వేనంబర్లు లేవని వివరించారు. భూసేకరణ కింద తప్పుగా నమోదు చేసిన ఈ సర్వే నంబర్లను తొలగించి ధరణిలో సరిచేసి పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.



తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న విద్యార్థులు

తల్లిదండ్రులకు పాదపూజ

తిమ్మాపూర్: మండలంలోని పొలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో భాగంగా మాతృవందనం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు, వారి చేతుల మీదుగా హాల్‌టికెట్స్ స్వీకరించారు.



గన్నేరువరంలో..

గన్నేరువరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. హెచ్ఎం కట్టా రవీంద్రాచారి, ఆంజనేయులు, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేశంగౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సునీల్, నాయకులు సుధాకర్, మహేందర్, లక్ష్మయ్య, తిరుమల, టీచర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్‌జెన్ స్కూల్‌లో బుధవారం పాఠశాల వార్షికోత్సవం, విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించామని స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. కార్యక్రమానికి ఎంఈవో కేతిరి నర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలని, ఇష్టంతో చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు కోరం సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, డైరెక్టర్ తిరుపతియాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.